2

# నిర్గమకాండము: బయలుదేరిన గ్రంథము

**చదువవలసిన అధ్యాయాలు:** 1-5, 7-14, 16, 19, 20, 24, 25, 27, 28, 30, 32, 34, 35, 40.

## శీర్షిక

"Exodus" అనేది గ్రీకు పదం, "బయటికి వెళ్లుట" లేక "బయలుదేరు" అని అర్థం యిస్తుంది. ఇది సంయుక్త పదమైయుంది. అది *ek*, అంటే, "లోనుండి," *hodos* అనేది "రోడ్డు" లేక "మార్గము" అని అర్థం. ("నేనే మార్గమును" అని ప్రభువు అన్నప్పుడు వాడబడిన పదమిది). పదానికి అక్షరార్థం ("the way out") "బయటికి మార్గం." "exit" అనే పదంతో అది సంబంధం కలిగియుంది.

ఇశ్రాయేలీయులు ఐగుప్తునుండి బయటికి వెళ్లుట, దేవుడైన యెహోవాతో ప్రత్యేకమైన సంబంధాన్ని స్థాపించుకొనిన విషయాన్ని ఈ పుస్తకం సూచిస్తుంది.

## పూర్వ చరిత్ర

ఆదికాండము ఎక్కడ వదిలివేసిందో, నిర్గమకాండము అక్కడనుండి ఆరంభించింది. లేఖకుడు మోషే. వ్యక్తులమీదనుండి దృష్టి జనాంగం (nation) మీదికి మరల్చబడింది. ఇది ఇశ్రాయేలు జనాంగం.

యోసేపును ఎరుగని ఫరో అధికారానికి వచ్చి ఇశ్రాయేలీయులను బానిసలనుగా చేశాడు. దేవుడు మోషేను విమోచకునిగా లేవనెత్తాడు. దేవుడు మోషేను పిలవడం, మోషే ఫరోను ఎదుర్కొనడం, పది తెగుళ్లువంటి ఆకర్షణీయమైన కథలు ఉన్నాయి. ఐగుప్తులోనుండి, ఎర్ర సముద్రముగుండా, అరణ్యంలోనికిని, సీనాయి కొండ చేరువకు ఇశ్రాయేలీయులు ఎలా చేరుకున్నారో ఈ గ్రంథం తెలుపుతుంది. అక్కడ పది ఆజ్ఞలును, దానికి సంబంధించిన చట్టాలును యివ్వబడ్డాయి. ప్రత్యక్ష గుడారమనే ప్రత్యేకమైన ఆరాధనా స్థలమొకటి నిర్మించబడింది. గ్రంథం ముగిసే సమయానికి జనులు యింకను సీనాయి కొండ వద్దనే ఉన్నారు.

కొనసాగింపు కొరకు, అవుట్‌లైన్‌లోని మెయిన్ పాయింట్స్‌కొరకు పేరులోని "బయలుదేరుట" అనే భావాన్నే మనం తీసికొంటాం.

**అవుట్‌లైన్**

I. బయటికి వెళ్లుట: విడుదల.
   A. బానిసలుగ హెబ్రీయులు (1).
   B. మోషే ఫరో రాజనగరులో పెంచబడ్డాడు (2).
   C. విడుదల (3–14).
   D. విమోచనా గీతము (15:1–22ఎ).

II. ముందుకు సాగుట: ప్రయాణము.
   A. అరణ్య ప్రయాణము (15:22బి–18:27).
   B. సీనాయికి చేరుకొనుట (19:1, 2).

III. దేవునితో వెళ్లుట: నిబంధనను స్వీకరించుట.
   A. ఇశ్రాయేలీయులకును, దేవునికిని మధ్య నిబంధన జరిగింది (19:3–25; 3–6 కీలక వచనాలు).
   B. పది ఆజ్ఞలు (20:1–17)
   C. సంబంధిత చట్టాలు (20:18–23:19).
   D. నిబంధన విస్తృతం చేయబడింది (23:20–24:11).
      1. దేవుని భాగం: “నేను నిన్ను దీవిస్తాను.”
      2. ఇశ్రాయేలీయుల భాగం: “మేము నీకు లోబడతాము.”

IV. దేవుని యొద్దకు వెళ్లుట: ఆరాధన – ప్రత్యక్షగుడారం.
   A. మోషే కొండపై నలభై దివారాత్రులు (24:12–18).
   B. ప్రత్యక్షగుడారం కొరకు ఆదేశాలు (25:1–31:11).
   C. చివరి ఆదేశాలు (31:12–18).

V. దేవునికి దూరంగా వెళ్లుట: బంగారు దూడ (32).

VI. దేవునివైపుకు మరలుట: మారుమనస్సు, మందసాన్ని నిర్మించడం.
   A. దేవుని హెచ్చరిక; మారుమనస్సు (33:1–11).
   B. మరో రెండు పలకలను తెచ్చుటకు మోషే కొండకు తిరిగి వెళ్లుట (33:12–34:35); నిబంధన సరిక్రొత్తదిగా చేయబడింది (34:10నుండి.).
   C. గుడారము కట్టబడింది (35–39).
   D. గుడారము నిలబెట్టబడింది, ప్రత్యక్ష గుడారపు ఆరాధన ఆరంభమయ్యింది (40; 33:7–11తో పోల్చి చూడు).

**నిర్గమకాండమునుండి పాఠాలు**

దేవుడు దేనిని ఆజ్ఞాపించలేదో దాన్ని చేయగలనని మోషే తలంచాడు, కాని తాను చేయలేనిదానిని చేయుమని దేవుడు ఎవనికిని ఆజ్ఞాపించడు. తన పని చేయడానికి అవసరమైన సమస్తాన్ని దేవుడు మోషేకు అనుగ్రహించాడు. మన అవసరతలను సహా దేవుడు తీర్చుతాడు – ఆయన ఆదేశాలకు మనం లోబడినంత కాలం.

దేవుడు ఇశ్రాయేలీయులతో (శుభప్రదమైన) నిబంధనను చేశాడు (ఒడంబడిక). దేవునికి లోబడడానికి ఇశ్రాయేలీయులు సహా ప్రమాణం చేశారు. దేవుడు దానిని తేలికగా తీసుకోలేదు. మనం బాప్తిస్మం పొందినప్పుడు, దేవుడు మనతో నిబంధన చేస్తాడు. ఆయన మనలను దీవించడానికి ఒప్పుకున్నాడు. మనం మిగిలిన మన జీవిత కాలమంతా ఆయనకు లోబడడానికి సమర్పించుకున్నాం. మన సమర్పణను మనం తీవ్రంగా తీసికో వలసినవారమైయున్నాం. దేవుని బిడ్డ జీవగ్రంథములోనుండి "తుడిచివేయబడవచ్చు" (32:32, 33).

పది ఆజ్ఞల అనంతరం, మిగిలిన చట్టాలన్నీ ప్రాథమికంగా ఆ చట్టాల విస్తరణయే. ఆసక్తికరమైన చట్టాల్లో యివి చేర్చబడ్డాయి 21:22, 24; 22:16, 17, 25, 26, 27; 23:2, 4, 8.

ప్రత్యక్షగుడార నిర్మాణానికి సంబంధించి వివరాలను దేవుడు ఆదేశించాడు. ఆరాధన అంటే దేవునితో ఒక తీవ్రమైన కార్యము. ఇశ్రాయేలీయులకు ఇష్టం వచ్చినట్లుగా ప్రత్యక్ష గుడారాన్ని చేయడానికి వీలులేదు. (25:9, 40; హెబ్రీయులకు 8:5; 39:32 గమనించు.)

క్రీస్తును గూర్చి ఛాయలు లేక "రూపచిత్రాలు" నిర్గమకాండములో చాల ఉన్నాయి: పస్కా పశువు (యోహాను 19:36), పరలోకపు మన్నా (యోహాను 6:33నుండి.), నీళ్లిచ్చిన బండ (1 కొరింథీయులకు 10:4), వగైరాలు.

## ఐగుప్తులో రాజీ (నిర్గమకాండము 7-10)

ఫరోకును, మోషేకును మధ్యగల చిత్త సంఘర్షణ, యుద్ధ చరిత్రలోగాని, కట్టు కథలోగాని కనుగొనడం కష్టమైయుంటుంది. అది దీర్ఘంగా కొనసాగిన పోరైయుంది.

మొదటిగా మోషే ఫరోను ఎదుర్కొనడంలో, చూడ ముచ్చటైన సంఘటన మోషే యిలా చెప్పడంలో కన్పిస్తుంది, "అరణ్యమందు నన్ను సేవించుటకై నా ప్రజలను పోనిమ్మని ఆజ్ఞాపించుటకుగాను హెబ్రీయుల దేవుడైన యెహోవా నన్ను నీ యొద్దకు పంపెను" (నిర్గమకాండము 7:16).

ఈ కాలంలో, ఊహించరాని తెగుళ్లు వరుసగా సంభవించాయి. ఫరోకు, మోషేకు మధ్య, ఖచ్చితంగా చెప్పాలంటే ఫరోకి దేవునికి మధ్యగల చిత్త సంఘర్షణ మన దృష్టికి ఆనదు.

ఫరో ఆర్థిక పరిస్థితి తన బానిసలపై ఆధారపడియుంది. వారిని అతడు పోనియ్యనొల్లకున్నాడు. ఇశ్రాయేలీయులను తన గుప్పిట్లో ఉంచుకొనడానికి అతడు ఏ విధానాన్ని ఉపయోగించుకొనగలడు? రాజీ. అతని రాజీ వ్యవహారాలు పైకి చాల అమాయకంగా

ఉన్నట్టు వినిపించాయి, కాని రాజీపడడం మోషే – మరియు దేవుడు – ఏమి సాధించాలనుకుంటున్నారో వాటి హృదయమును, ఆత్మను లయపరచి ఉండేవే.

రాజీ నేడు మనలను కూడ భయపెడుతుంది. మనలో భయంకరమైన అవిధేయతను చొరనివ్వడం గూర్చి అపవాది చింతించడు; రాజీ కుదర్చడానికి వాడు ప్రయత్నిస్తాడు. కొన్ని విధానాల్లో, రాజీ అనేది వానికి చాలా అనుకూలంగా ఉంటుంది. ఎందుకంటె మనస్సాక్షిని అది ఎంతో ఎక్కువగా మోసం చేస్తుంది సరిగదా, క్రీస్తువారి పనికి బహు నష్టం కూడ వాటిల్లేలా అది చేస్తుంది.

ఫరో మోషేకు వాగ్దానం చేసిన నాలుగు రాజీలను జ్ఞాపకం చేసికొందాం, గమనించుదాం:

I. "దేశంలోనే బలిచేయమనడం" (8:25).
   A. రాజీ:
      1. "ఇక్కడ ఐగుప్తులో మరొక దేవతను చేర్చడంలో అభ్యంతరం లేదు (మరియు మేము మా దృష్టిని మీమీద ఉంచగలం)."
      2. నేడు: "ఆరాధన, మేలు చేయడమనేవి ముఖ్యమైన సంగతులు – ఎక్కడ మేము వాటిని జరిగిస్తామనేది ముఖ్యం కాదు."
   B. మోషే జవాబు: 8:26, 27.
      1. "దాన్ని మేము యిక్కడ చేయలేం. అది దేవునికి హేయము."
      2. "ఎక్కడ" అనేదానిలో వ్యత్యాసముంది. సంఘము రక్తముతో కూడిన దేవుని సంస్థయై ఉంది (అపొస్తలుల కార్యములు 20:28; ఎఫెసీయులకు 1:22, 23; 2:16; 3:10). వెలుపలికి రమ్మనేది సవాలు: " 'కావున మీరు వారి మధ్యనుండి బయలువెడలి ప్రత్యేకముగా ఉండుడి'; 'అపవిత్రమైన దానిని ముట్టకుడని … నేను మిమ్మును చేర్చుకొందును, మీకు తండ్రినైయుందును …' " (2 కొరింథీయులకు 6:17, 18).

II. "ఎక్కువ దూరము పోవద్దు" (8:28).
   A. రాజీ:
      1. "నా కను చూపు మేరలో ఉండండి, మనకు యింకా బంధకాలు ఉండే మేరలో."
      2. నేడు: "మతమంటే పిచ్చిలా ఉండకండి! ఎక్కువగా అందులో మునిగిపోవద్దు!"
   B. ప్రభువుతో మేము "కడవరకు" వెళ్లాలి.
      1. "బోధ అంతటిలో, క్రైస్తవ జీవితం అంతటిలో …"
      2. మోషే ఫరో ఎదుటనుండి వెళ్లిపోయాడు – రాజీ పడలేదు!

III. "మీ పిల్లలను విడిచి వెళ్లండి" (10:8–11).

A. రాజీ: "పురుషులు మాత్రమే" వెళ్లవచ్చు.

1. ఫరో తెలివైన విన్నపం: "మీరు యిలా చేసినట్టయితే మీరు ఎక్కువ దూరం వెళ్లరు; మీరు తిరిగి వస్తారు; మీరు తిరిగి రాకపోయినా, మీరు చచ్చినప్పుడు, మీ ఉద్యమం చస్తుంది."
2. నేడు: "భక్తిగా ఉండండి; అయితే మీ భక్తిని మీ పిల్లలమీద రుద్దకండి."

B. ఈ ఏరియాలో రాజీ కుదిరే అవకాశం లేదు!

1. మోషే వెళ్లగొట్టబడినప్పుడు (ఫరో ముఖంమీద తిరస్కార దృష్టి ఉండియుండవచ్చు).
2. తల్లిదండ్రులుగా దేవుడు మనకు సహాయపడతాడు: ఆత్మ సంబంధమైన వాతావరణాన్ని యివ్వడానికి, నిజమైన విలువలను ఉపదేశించడానికి, మన పిల్లల ముందు క్రైస్తవ జీవితాన్ని జీవించ డానికి. వారు దీన్ని కోరనప్పుడు, వారిలో కోర్కె పుట్టించడానికి దేవుడు సహాయం చేస్తాడు!

IV. "మీ మందలు మీ పశువులు మాత్రమే యిక్కడ ఉండవలెను" (10:24).

A. రాజీ:

1. "ఈ విధంగా మీరు బలి యివ్వలేరు; మీకు భోజనముండదు, గనుక మీరు తిరిగి వస్తారు."
2. నేడు: "(డబ్బు, తలాంతులు, సమయం) వదలివేయండి – పనికి ఆధారమైనవాటిని వదలివేయండి. అందులో నిమగ్నులు కాకండి."

B. రాజీపడనొల్లని గొప్ప పలుకులు: 10:25, 26.

ముగింపు

A. ఇశ్రాయేలీయులు ఐగుప్తును ఫరో షరత్తులమీద కాదు, దేవుని షరత్తులమీదనే విడిచిపోయారు.

B. వారు జంతు బలులను అర్పించారు; మనం మన జీవిత బలులనర్పించాలి. రోమా 12:1–2 యిలా అంటుంది, "కాబట్టి నా సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమునుబట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది."